Aum Sri Sai Ram

# Sri Sathya Sai Seva Organisations

ANDHRA PRADESH

Er.S.G.Chalam, B.E
State President

Geetanjali, 50-50-24/C
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

సర్క్యులర్ నెం-41/ఎస్.పి/ఏపి

తే.08.08.2019ది

పి.ఎస్ - ప్రశాంతి సేవ (సెక్యూరిటీ)

జిల్లా అధ్యక్షులకు సాయిరాం!

భగవాన్ బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రశాంతి సెక్యూరిటీ సేవ జరుగుచున్నది. కానీ స్వామి వైభవం మరియు అనుగ్రహంతో వివిధ కార్యక్రములు, పండగలు ప్రశాంతినిలయంలో జరుగుతున్న కారణంగా భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుచున్నది. కావున ఆశ్రమంలో ప్రశాంతి సెక్యూరిటీ సేవ వివిధ రకములైన, సున్నితమైన, సెక్యూరిటీ పరమైన అంశముల నిర్వహణలో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది.

ముఖ్యంగా ప్రశాంతి సెక్యూరిటీ సభ్యులు సేవాదళ్ సభ్యులుగా కూడా సేవలో పాల్గొనుచున్నారు కావున వీరు నిర్వహించు సేవ ప్రాముఖ్యత ఉన్నది. ప్రస్తుతం రోజుకు 10 నుండి 15 సెక్యూరిటీ సేవలో పాల్గొనుచున్నరు. కానీ భక్తులు పెరుగుచున్న కారణంగా ఇది 30 నుండి 35 సాదారణ రోజులలోను, 40 నుండి 45 మంది పండుగల సందర్భంగా ఉండవలసిన అవశ్యకత ఉన్నది. దీనికి గాను అన్ని రాష్ట్రములతో ఒక రోష్టర్ తయారు చేసుకొనవలసియున్నది.

ప్రతీ జిల్లాలో ప్రశాంతి సెక్యూరిటీ సభ్యుల సంఖ్య పెంచుకొని వారికి ప్రత్యేకమైన శిక్షణ అందించి వారిని సేవలో వినియోగించుకొనవలెనని అఖిల భారత అధ్యక్షులు ప్రత్యేకంగా సూచించుట జరిగినది. కావున ప్రతి జిల్లాలో 25 నుండి 40 సంవత్సరముల వయస్సు కలిగిఉండి ప్రస్తుతం ప్రశాంతినిలయం సేవలలో కనీసం ఒక పర్యాయమైన సేవలో పాల్గొన్న సేవాదళ్ సభ్యులను ఎంపిక చేసుకొని ఉన్నట్లయిన త్వరలో వారికి ఒక శిక్షణా తరగతులు ఏర్పాటుచేసి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. ఈ సమావేశ వివరములు త్వరలో తెలియజేయడం జరుగుతుంది.

శ్రీకాకుళం(10), విజయనగరం(10), శ్రీకాకుళం(10), విశాఖపట్నం(10), పాడేరు(5), తూర్పు గోదావరి(10), పశ్చిమ గోదావరి(10), కృష్ణ(10), గుంటూరు(10), నెల్లూరు(5), ప్రకాశం(5), కడప(5), చిత్తూరు(5), అనంతపురం(5) చొప్పున కొత్తవారిని ఎంపిక చేసుకొనవలెను. ఈ వివరములను మీ జిల్లా ప్రశాంతి సెక్యూరిటీ సమన్వయకర్తతో లేదా జిల్లా సేవా సమన్వయకర్తతో చర్చించి మీ జిల్లాలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొనవలెను.

ప్రస్తుతం ఉన్న ప్రశాంతి సెక్యూరిటీ సభ్యులకు కూడా ఒక ప్రత్యేక రిఫ్రెషర్ కోర్సు నిర్వహించబడును ఆ తేదీలు, విదివిధానాలు మీకు త్వరలో తెలియజేయబడును.

సదా సాయి సేవలో

(ఎస్.జి.చలం)

(R)0891-2551624, 5538224, (O) 0891-2569592, 2502582,Cell: 98491-22466
e-mail: sgchalam@yahoo.com

Wherever you are, you are mine - Baba